# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 319 | వరంగల్ | మంగళవారం, 29 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

98663667



ప్రజాపాలనలో ప్రజా సంక్షేమం : సర్పంచ్ పెద్ది | 2


# జనగామలో డీసీసీ నిరసన ర్యాలీ

- **బీజేపీ పార్టీ కీలు బొమ్మ ఎన్నికల కమిషనర్ జ్ఞనేష్ కుమార్**
- **వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్**




**పాలకుర్తి వాణి, జనగామ :** ఓట్ల చోరీ వ్యవహారంలో సిఈసి జ్ఞానేష్ కుమార్ తీసుకున్న నిర్ణయాలను నిరసిస్తూ, ఆయన రాజీనామా చేయాలని కోరుతూ ఏఐసీసీ పిలుపు మేరకు జనగామలో నిరసన ర్యాలీ నిర్వహించారు.డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్, ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ నుండి జనగామ కలెక్టరేట్ కార్యాలయం వరకు ఈ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , YTDA మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తన్న, వైస్ చైర్మన్ కంచె రాములు, జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి డా. నరేందర్ పవార్,డీసీసీ ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి, సేవాదళ్ విభాగ అధ్యక్షులు జాయ మల్లేష్,మైనర్టీ విభాగం అధ్యక్షులు మజీద్ అప్సర్,బీసీ విభాగం అధ్యక్షులు ప్రవీణ్, మల్లేష్, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,ఎస్సీ విభాగం నాయకులు, ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు రామ్ చందర్, రాజు, సోమన్న, పాలకుర్తి, ఘనపూర్, జనగామ నియోజకవర్గాల ముఖ్యనాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









# ఎలుకలు కరిచిన ఆనవాళ్లు లేవు



- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
- **పాలకుర్తి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** సోమవారం జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, సమగ్రంగా పరిశీలించారు. ఆర్డీఓ కిరణ్ ప్రకాష్ తో కలిసి కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ఈ నెల 22న విద్యార్థులను ఎలుకలు కరిచినట్లు వచ్చిన సమాచారంపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి భోజనం ఎలా ఉంది? ఆరోగ్యం ఎలా ఉంది? రాత్రి సమయంలో జ్వరం వస్తుందా? ఎలుకలు కరిచినట్లు మీరు వాటిని చూసారా? మీ పేరు ఏమిటి? మీ అమ్మానాన్న పేర్లు? వారు ఏం చేస్తారు? ఏ ఊరు? టీకాలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. అలాగే విద్యార్థుల కాళ్లు, చేతులను నిశితంగా పరిశీలిస్తూ, ఏ సమయంలో జరిగింది? ఆ సమయంలో రక్తం వచ్చినట్లు అనిపించిందా? నొప్పిగా ఏమైనా ఉందా? అని వివరాలు తెలుసుకున్నారు. తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ వేదవతి, వైస్ ప్రిన్సిపల్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# చట్టసభలో గౌడ్ ల ప్రాతినిధ్యం పెరగాలి

- **గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్**
- **ఏకగ్రీవంగా గోపా జనగామ జిల్లా కమిటీ ఎన్నిక**





**పాలకుర్తి వాణి, జనగామ :** రాజకీయాలకతీతంగా గౌడ కులస్తులు ఐక్యత భావంతో కలిగి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గౌడ కులస్తులను అత్యధికంగా గెలిపించుకోవాల్సిన అవసరము ఎంతైనా ఉందని గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పిలుపునిచ్చారు. చట్టసభలో గౌడ్ ల ప్రాతినిధ్యం మరింత బలంగా పెరగాలని అన్నారు. జనగాం జిల్లా కేంద్రంలో లయన్స్ భవనంలో జరిగిన గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జనగామ పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆవరణలో జనగామ జిల్లా " గోపా " సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ సభాధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, గోపా ద్వారా గౌడ సమాజంలో నిద్రావస్థలో ఉన్న సభ్యులను మేలుకొలుపుతూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు " గోపా " ద్వారా ప్రోత్సాహాన్ని వివిధ మార్గాల ద్వారా అందిస్తున్నారని అన్నారు. చదువును ఆపకుండా విద్యార్థిని విద్యార్థులలో చైతన్యాన్ని కలిగిస్తూ, చదువు అందుకు సంబంధించిన అవకాశాలను ప్రభుత్వ పథకాలను, ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ప్రోత్సహిస్తూ బీద కుటుంబాలలోని విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని ఉన్నత చదువులలో ప్రతిభ కనబరచాలని సూచించారు. చదువుకున్న వారికి వివిధ రంగాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలను ఎప్పటికప్పుడు వివిధ మార్గాల ద్వారా తెలుసుకొని, ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని అన్నారు. చట్టసభలలో మన వారి సంఖ్యా బలం పెరిగినప్పుడే ప్రభుత్వ పథకాలు మనందరికీ దామాషా ప్రాతిపదికన అందుకోవడానికి అవకాశం ఉందని చెప్పారు. వచ్చే ఎన్నికలలో అత్యధిక సంఖ్యలో అసెంబ్లీకి గౌడ కులస్తులను పంపించవలసిన బాధ్యతను కూడా గోపా తీసుకుంటుందని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచులు, కార్పొరేటర్ ఎన్నికలలో గణనీయమైన కృషిచేసి మన వాళ్ళు అధిక సంఖ్యలో గెలుపొందడానికి " గోపా " ఎంతగానో కృషి చేసిందని పేర్కొన్నారు. గతంలో జనగామ పట్టణంలో ఒకే ఒక గౌడ కార్పొరేటర్ ఉండేవారని, ఈ మధ్యన జరిగిన ఎన్నికలలో ఆ సంఖ్య ఒకటి నుండి నాలుగు కి పెరగడంలో " గొపా " కృషి గణనీయంగా ఉందని అన్నారు. ఎప్పటికప్పుడు సమాజంలో మారుతున్న శాస్త్ర సాంకేతికతను అంది పుచ్చుకుని మనవారికి అందించడంలో కూడా "గొపా " గణనీయంగా కృషి చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా కుర్రెముల యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షులు ముద్దగౌని రామమోహాన్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, జనగామ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది నారాయణ గౌడ్, కార్పొరేటర్లు గోపిగాని సుగుణకర్ గౌడ్, పాముకుట్ల ప్రసాద్ గౌడ్, బూడిద జ్యోతి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలన్నే వెంకటమల్ల గౌడ్, అడ్వకేట్ గద్దె అనిల్ కుమార్ గౌడ్, కిషన్ గౌడ్, జర్నలిస్టులు మారగోని సిద్దయ్య గౌడ్ , సేవా రత్న అవార్డు గ్రహీత, పాలకుర్తి వాణి దినపత్రిక చీఫ్ ఎడిటర్ కమ్మగాని రమేష్ గౌడ్ , సర్పంచులు, జిల్లాలోని గోపా మండల అధ్యక్షులు, సభ్యులు కార్యవర్గం పాల్గొన్నారు.

**ఏకగ్రీవంగా గోపా నూతన కార్యవర్గం.**

జనగాం జిల్లా గోపా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. అధ్యక్షులుగా బైరగౌని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దూడల రాజసంపత్ గౌడ్, కోశాధికారిగా గునిగంటి రామక్రిష్ణ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, పాలకుర్తి వాణి :** ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. 371 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. డీఆర్డీఓ భాస్కర్, జనగామ మునిసిపల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి, సీపీఓ చిన కోట్యా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# వాసవి సేవాదళ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మాదంశెట్టి వెంకన్న



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవాదళ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మాదంశెట్టి వెంకన్న నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నిర్వహించిన వాసవి సేవాదళ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, వాసవి సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మంకాళి విజయ్ కుమార్ చేతుల మీదుగా మాదంశెట్టి వెంకన్న నియామక పత్రాన్ని స్వీకరించారు.తనను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించేందుకు సహకరించిన జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, జనగామ జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్ జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మరియు పాలకుర్తి మండల ఆర్యవైశ్య నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341